


# కరపత్రం

SINCE 2014

మంగళవారం జూన్ 24 2025 సంపుటి :0 సంచిక :249 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## ప్రారంభమైన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం..
## పలు అంశాలపై చర్చ



హైదరాబాద్:
సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. సచివాలయంలో జరుగుతోన్న ఈ సమావేశానికి కొత్తగా మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి క్యాబినెట్ భేటీకి హాజరయ్యారు. వానాకాలం పంటలకు రికార్డుస్థాయిలో రైతు భరోసా పంపిణీ, రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ, స్పోర్ట్స్ పాలసీ, కాళేశ్వరం ప్రాజెక్టు, ఏపీ తలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడానికి తదుపరి కార్యాచరణపై మంత్రివర్గం చర్చించనుంది.

## బోనాలు స్పెషల్.. ట్యాంక్‌బండ్ వద్ద 'బీసీ'ల ఎగ్జిబిషన్: పొన్నం ప్రభాకర్



2 లో

హైదరాబాద్:
బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

## రైతుభరోసా సంబరాలు చేపట్టాలి
## - డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్:
రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు.

## కమిషన్లన్నీ మేడిగడ్డపైనే ఉంటాయి.. సుంకిశాలపై ఉండవు: హరీశ్‌రావు

హైదరాబాద్:
మేడిగడ్డకు ఒక నీతి.. సుంకిశాలకు ఇంకో నీతా అని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేడగడ్డకు చిన్న మరమ్మతులు చేసి గోదావరి నీళ్లను లిఫ్ట్ చేసే అవకాశమున్నా చేయట్లేదన్నారు. భారాసను బద్నాం చేయాలనే సింగిల్ పాయింట్ అజెండాతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు.



2లో..



2 లో

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

» రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి
» హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు
» 28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక
» నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి

నిజామాబాద్,జూన్23:
బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు.



2లో..

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

» సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ
» ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జూన్ 23:
రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.



2 లో

## బిజెపి ఎంపి రఘునందన్ రావుకు బెదిరింపులు

- చంపేస్తామంటూ మావోల పేరుతో కాల్
- ఎంపి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,జూన్ 23:
మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావు కు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు.

## కాళేశ్వరంలో అవినీతి ముమ్మాటికీ నిజం
### గోషామహల్ ఎమ్మెల్యే రాజాసంగ్ విమర్శలు



హైదరాబాద్,జూన్ 23:
కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే భారాస నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని భాజపా ఎమ్మెల్యే రాజా సింగ్ మండిపడ్డారు. బండి సంజయ్‌పై భారాస నేతలు చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ముమ్మాటికి అవినీతి ప్రాజెక్టేనని వ్యాఖ్యానించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాది.. మా పార్టీది ఒకే అభిప్రాయం. ఈ ప్రాజెక్టుపై ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా చెప్పిన మాటలకే మేమూ కట్టుబడి ఉంటాం అన్నారు. భారాస నేతల వైఖరి చూస్తుంటే 'ఉల్టా చోర్ కొత్వాల్ డాంటే' అన్నట్లుగా ఉంది. ప్రధాని మోదీ చెప్పినట్లు భారాస కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంది. ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రూ. 8వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో రూ. 1.20లక్షల కోట్లకు పెంచలేదా? ఆనాడు కేసీఆర్ స్వయం ప్రకటిత ఇంజినీరు అవతారం ఎత్తి కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి ప్రజాధనం లూటీ చేశారని అన్నారు. ఆయన కుమారుడు ఎన్‌డీఎస్ఏ కంటే తానే తెలివైన మేధావిగా ప్రవర్తిస్తున్నారని రాజాసింగ్ విమర్శించారు.

## మేడ్చల్‌లో హైడ్రా కూల్చివేతలు.. రియల్ ఎస్టేట్ వెంచర్‌లో..



మేడ్చల్:
తెలంగాణలో అక్రమ నిర్మాణాల కూల్చివేతల ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా మేడ్చల్ జిల్లా పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చి వేస్తున్నారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు ప్రారంభమయ్యాయి.వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఉదయం నుంచే హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కొర్రెముల రెవెన్యూ పరిధి ఏకశిలానగర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంచర్‌లో ప్లాట్లకు అడ్డుగా ప్రహరీ గోడ నిర్మించారు. దీనిపై స్థానికుల నుంచి హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో అధికారులు రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు.



2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. విచారణకు హాజరైన నేతలు

హైదరాబాద్:
ఫోన్ ట్యాపింగ్ కేసులో మేడ్చల్ కాంగ్రెస్ నేత హరివర్ధన్‌రెడ్డి, వరంగల్ కాంగ్రెస్ నేత సుధీర్‌రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. మరోవైపు మంగళవారం భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి విచారణకు హాజరు కానున్నారు.

## వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకుల వినతి..



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 23**
బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలలో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు తమ వద్దనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు తూట్లు పొడుస్తున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు సోమవారం మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారం గా చేయడమే కాకుండా, కొన్ని పాఠశాలలు పట్టణంలోని బుక్ స్టోర్ దుకాణాలతో కుమ్మక్కై యదేచ్చగా పాఠ్యా పుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయాలు అధిక ధరలతో విక్రయించడమే కాకుండా , ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలో అడ్మిషన్లు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలను తనిఖీ చేసి చర్యలు చేపట్టాలన్నారు. ఓ పక్క స్కూల్ ఫీజులు భారమై తల్లిదండ్రులు తల్లడిల్లుతుంటే వారిపై పుస్తకాలు, యూనిఫామ్, షూస్ పేరిట వ్యాపారం సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు, వాటి పుస్తకాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు ఈ కార్యక్రమంలో సభ్యులు కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, పర్యావరణ కో కన్వీనర్ ప్రకాష్ పటేల్, నాయకులు పైడిమల్ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, హరికృష్ణ, సాయి కిరణ్, చిరంజీవి, మహేష్, అనిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన పోచారం, కాసుల



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 23**
బాన్సువాడ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను సోమవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్టం మనోహర్, ఉద్దెర హన్మాండ్లు, నారాయణరెడ్డి, పండరి, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## 10 శాతం భూముల కబ్జాపై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 23**
బాన్సువాడ పట్టణంలోని ఇంటర్ కాలనీలో 10 శాతం భూమిని కబ్జా చేసి ఇంటిని నిర్మించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ భవనాలను నిర్మిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భాజపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ, నాయకులు సాయికిరణ్, హరికృష్ణ, చిరంజీవి, మహేష్, అనిల్, చీకట రాజు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ

**కరపత్రం ప్రతినిధి ఏర్గట్ల,జూన్ 23 :**
మండలంలోని బట్టా పూర్ గ్రామం లో ఇరువై లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన గ్రామ పంచాయతీ భావన నిర్మాణానికి సోమవారం పంచాయతీ రాజ్ ఏఈ బట్టచార్య,స్థానిక గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు భూమి నిర్వహించారు. ఈ



కార్యక్రమం లో విడిసి అధ్యక్షుడు బత్తుల సంజీవ్, సభ్యులు నూకల గంగాధర్, పెద్ద సాగర్, రైతు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలే శ్రీనివాస్, రఫీ, మాజీ సర్పంచ్ కట్కం సాగర్ రెడ్డి, గ్రామస్తులు దయానంద్, మాస్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి, తదితరులు, పాల్గొన్నారు.

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి
ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదన్నారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం పై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్దిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ÷ూఖఆఅఒ ఎండి ముష్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. విచారణకు హాజరైన నేతలు

మొదటిపేజీ తరువాయి
ఇటీవల ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు బాధితులను సిట్ వరుసగా విచారిస్తోంది. వీరిచ్చే వివరాలతో నిందితులను ప్రశ్నించనుంది.

**సాక్షిగా హాజరు కానున్న ఈటల**
ఫోన్ ట్యాపింగ్ కేసులో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం సిట్ విచారణకు సాక్షిగా హాజరు కానున్నారు. ఉదయం 11 గంటలకు వాంగ్మూలం ఇవ్వనున్నారు. అప్పటి రివ్యూ కమిటీ సభ్యుల వాంగ్మూలాలు రికార్డు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలోనే అప్పటి జేఏడీ సెక్రటరీ శేషాద్రి, మాజీ సీఎస్ శాంతి కుమారి, లా సెక్రటరీ వాంగ్మూలాలను రికార్డు చేయనున్నారు. ప్రస్తుతం శాంతికుమారి విదేశాల్లో ఉన్నందున.. వచ్చాక వాంగ్మూలం తీసుకోనున్నారు.

## బిజెపి ఎంపి రఘునందన్ రావుకు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి
సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్‌ని రఘునందన్‌రావు పీఏ ఎత్తాడు. 912143352974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్ముంటే కాపాడుకోండి అంటూ రఘునందన్‌ని ఆగంతకుడు బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్‌రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్‌కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

## బోనాలు స్పెషల్.. ట్యాంక్‌బండ్ వద్ద 'బీసీ'ల ఎగ్జిబిషన్: పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి
ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

## కమిషన్లన్నీ మేడిగడ్డపైనే ఉంటాయి.. సుంకిశాలపై ఉండవు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
సుంకిశాల విషయంలో మాత్రం కాంగ్రెస్ లోపాలు ఎక్కడ బయటపడతాయోనని గుట్టు చప్పుడు కాకుండా మరమ్మతులు మొదలుపెట్టిందని తెలిపారు.
"సుంకిశాల మీద నిపుణుల కమిటీ, విజిలెన్స్ కమిషన్, జ్యుడీషియల్ కమిషన్ విచారణ, ఎన్డీఎస్ఏ నివేదికలు ఉండవు. ఇవేవీ లేకుండానే మరమ్మతులు చేయిస్తున్నారు. అదే మేడిగడ్డలో రెండు పియర్స్ కుంగితే అన్ని కమిషన్ల విచారణలు ఉంటాయి. ఎన్డీఎస్ఏ, నిపుణుల కమిటీ, విశ్రాంత ఇంజినీర్లు, ఇంకా వివిధ సంస్థలు ఆ పియర్స్‌కు మరమ్మతులు చేయమని ప్రభుత్వాన్ని అభ్యర్థించినా.. నిర్మాణ కంపెనీ సిద్ధమని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. కేవలం రాజకీయ స్వార్థంతో తెలంగాణ ప్రయోజనాలను కూడా పక్కకు పెట్టడం కాంగ్రెస్ మార్కు 'ప్రజా వ్యతిరేక-ప్రతిపక్ష వేధింపు'పాలనకు నిదర్శనం"అని హరీశ్‌రావు అన్నారు.

## గద్వాల తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు

### పెళ్లికి ముందే లేచిపోయిన పెలల్ఇ కూతరు మాయమాటలు చెప్పి నమ్మించి పెళ్లి తీరా పెళ్లయ్యాక హత్యకు ప్లాన్

ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. తేజేశ్వర్ ను చంపేందుకు 4 సార్లు ప్రయత్నం చేసి విఫలం అయినట్లు పోలీసులు తెలిపారు. 5 వ సారి సక్సెస్ అయ్యింది సుపారీ బ్యాచ్. మాస్టర్ మైండ్ అంతా తిరుమల రావుది అని పోలీసులు భావిస్తున్నారు. సుపారీ టీమ్ తేజేశ్వర్ ను చేను సర్వే చేయాలని తీసుకెళ్లినట్లు గుర్తించారు. దాడి సమయంలో తప్పించుకునే ప్రయత్నం చేశాడు తేజేశ్వర్. గద్వాల మండలం వీరాపురం స్టేజి వద్దే హత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. సెక్సువల్ జలసి కారణంగానే మర్డర్ చేశారని పోలీసులు భావిస్తున్నారు. హంతకులకు స్థానికంగా అందిన సహకారంపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిపారు. సర్వేయర్ తేజేశ్వర్ వివాహంలోనూ ట్విస్టులు చోటుచేసుకున్నాయి. తేజేశ్వర్, ఐశ్వర్యలకు ఫిబ్రవరి 13న పెద్దలు పెళ్లి నిశ్చయించారు. వివాహం ఫిక్స్ అయ్యాక ఫిబ్రవరి 8న బ్యాంకు ఉద్యోగితో ఐశ్వర్య లేచిపోయింది. ఫిబ్రవరి 15న మళ్లీ ఇంటికి తిరిగి వచ్చింది ఐశ్వర్య. ఈ వ్యవహారం అంతా పెళ్లికొడుకుకు తెలియడంతో పెళ్లి రద్దు చేసుకున్నరు ఇరు కుటుంబాలు. అయితే తిరిగి తేజేశ్వర్ తో మాటలు కలిపింది ఐశ్వర్య. మా అమ్మ కట్నం ఇవ్వలేక ఇబ్బంది పడుతుంటే బంధువుల ఇంటికి వెళ్లాలని నమ్మబలికింది. తేజేశ్వర్, ఐశ్వర్య మధ్య ప్రేమ చిగురించింది. కుటుంబ సభ్యులు ఆ అమ్మాయి వద్దు అని చెప్పినా వినకుండా ప్రేమ వ్యవహారంతో పెళ్లి చేసుకున్నాడు తేజేశ్వర్. మే 18న పెళ్లి జరగగా.. జూన్ 17న కిడ్నాప్ అయి హత్యకు గురయ్యాడు. జూన్ 21న నంద్యాల జిల్లా పాణ్యం దగ్గర తేజేశ్వర్ డెడ్ బాడీని గుర్తించారు పోలీసులు.

## బోథ్ మండలంలో పెద్దపులి సంచారం

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో పెద్దపులి సంచారం కలకలం సృష్టించింది. బోథ్ మండల సరిహద్దు ప్రాంతంలో పెద్దపులి తిరుగుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఏమరకు అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో పెద్దపులి కనిపించింది. దానికి రెండేండ్ల వయసు ఉంటుందని గుర్తించారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. త్వరలో దానిని పట్టుకుంటామని వెల్లడించారు. కాగా, గత గురువారం బోథ్ అతవీ ప్రాంతంలో ఓ దూడపై పెద్దపులి దాడి చేసింది. దీంతో చుట్టుపక్కల తీవ్ర ఆందోళన నెలకొంది.

## కంచగచ్చబౌలి భూములపై విచారణ వాయిదా

కంచ గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను సీజే ధర్మాసనం 3 వారాలకు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూములను గతంలో టీజీఐఐసీకి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. భూమిని అభివృద్ధి చేసి ఐటీ కంపెనీలకు కేటాయించేలా టీజీఐఐసీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈక్రమంలో భూములను జేసీబీలతో చదును చేసింది. దీన్ని అడ్డుకోవాలంటూ హైకోర్టులో వేర్వేరుగా 4 ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వాదనల సందర్భంగా.. టీజీఐఐసీకి భూమిని అప్పగిస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు. సుప్రీంకోర్టులో దీనిపై విచారణ ఉండటంతో.. హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది.

## దీనస్థితిలో డిప్యూటీ తహశీల్దార్.. ఆస్పత్రి బిల్లులు మాఫీ చేయించిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ

అనారోగ్యంతో ఆస్పత్రిపాలై బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్ ఖన్నాకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి అండగా నిలిచారు. తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్ పాకతో కలిసి సోమవారం ఆస్పత్రికి వెళ్లి రాజేశ్ ఖన్నాను పరామర్శించారు. అప్పటికప్పుడే ఆస్పత్రి బిల్లు సమస్యలను పరిష్కరించి డిశ్చార్జికి ఏర్పాట్లు చేశారు.వరంగల్ జిల్లా నల్లబెల్లి డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్ ఖన్నా తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. 25 రోజులకు రూ. 20లక్షలకు పైగా ఆస్పత్రి బిల్లు అయింది. అప్పటికే రూ.13లక్షలు వరకు కుటుంబసభ్యులు వివిధ రూపాల్లో డబ్బులు తెచ్చి బిల్లులను చెల్లించారు. మిగిలిన రూ.7లక్షలు చెల్లించే పరిస్థితి ఆ కుటుంబానికి లేకుండాపోయింది. రూ.7లక్షలు చెల్లిస్తేనే డిశ్చార్జ్ చేస్తామని ఆస్పత్రి వర్గాలు తేల్చి చెప్పాయి.రాజేశ్ ఖన్నా, అతడి కుటుంబ సభ్యుల దయనీయ స్థితి గురించి తెలుసుకున్న తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి. లచ్చిరెడ్డి, రమేశ్ పాక ఆస్పత్రికి వెళ్లి వారికి ధైర్యం చెప్పారు. అన్ని రకాలుగా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చికిత్స బిల్లుపై ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి మిగతా రూ.7లక్షలు మాఫీ అయ్యేలా చేశారు. అనంతరం రాజేశ్ ఖన్నాను డిశ్చార్జి చేసేలా ఏర్పాట్లు చేశారు.

## దేశఐక్యత కోసం ప్రాణాలర్పించిన దేశభక్తుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 23**
భారతదేశ ఐక్యత సమగ్రత కోసం తన ప్రాణాలను కల్పించిన నిజమైన దేశభక్తులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చి బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ఆవరణలో నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కో కన్వీనర్ ప్రకాష్ పటేల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రశాంత్ గౌడ్, బిజెపి నాయకులు గుడు గుట్ల శ్రీనివాస్, పైడిమల్ లక్ష్మీనారాయణ, శంకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, సాయి కిరణ్, సాయి రెడ్డి, చిరంజీవి, మహేష్, అనిల్, చీకట్ల రాజు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో ఒలింపిక్ జ్యోతి ర్యాలీ





గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి
అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా మెట్టుపల్లి లో ఘనంగా ఒలంపిక్ రన్ టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టార్చ్ ర్యాలీ మెట్టుపల్లి అయ్యప్ప స్వామి గుడి నుండి బస్టాండ్ మీదుగా కూరగాయల మార్కెట్ రోడ్డు నుండి పట్టణంలోని ప్రముఖ ప్రధాన రహదారుల వెంబడి టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చిన్నతనము నుండి క్రీడారంగం పట్ల చిన్న చిన్న పాటలతో విద్యార్థులను ఫిట్నెస్ గా తయారు చేస్తూ ఆటలు అంటే ఇష్టం కల్పించే విధంగా తయారు చేయాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడల వలన స్నేహభావం ఏర్పడుతుందని అందుకే ప్రపంచ దేశాలు నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఒలంపిక్స్ క్రీడలను నిర్వహిస్తున్నారు అని ఆన్మొనారు.మొట్టమొదట 1894 సం.లో ప్రారంభించబడిన ఆధునిక ఒలంపిక్ క్రీడల స్థాపనను గుర్తుచేసుకునేందుకు ప్రతి సంవత్సరం జూన్ 23న ప్లొంపిక్ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఒలంపిక్ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం సోదర భావం పెంపు అని అన్నారు.ఎలాంటి వివక్ష లేని ప్రపంచ భావన సమానత్వ భావన పెంపొందించడమే దీని లక్ష్యం అని తెలియజేశారు.ఒలంపిక్స్ స్ఫూర్తి తో, క్రీడల ద్వారా యువతకు అవగాహన కల్పించడం ద్వారా, శాంతియుత మరియు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడమే ఒలంపిక్స్ ఉద్దేశ్యం అని ముత్యం రెడ్డి తెలియజేశారు.ఒలంపిక్స్ స్ఫూర్తితో పరస్పర అవగాహన పెంపొందుతుందని అన్నారు.ఒలంపిక్స్ వల్ల ఆటల వల్ల విలువలు, శ్రేష్టత, గౌరవం మరియు స్నేహం పెరుగుతుందని, ప్రపంచ దేశాల మధ్యన స్నేహ సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా క్రీడా ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి సంకు అశోక్ సంఘ సభ్యులు మరిపెల్లి కార్తీక్, ఆల్ రౌండ్ గంగాధర్, కౌన్సిలర్ కిషోర్, శివ తో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని ర్యాలీ విజయవంతం చేసారు.?

## పంటఖుర్దు లో మహిళ దారుణ హత్య...



**కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్ 23..**
బోధన్ మండలంలోని పంటఖుర్దు గ్రామంలో గైక్వాడ్ చంద్రకళ (60) అనే మహిళ దారుణ హత్యకు గురైన ఘటన సోమవారం ఉదయం వెలుగుచూసింది. హత్య సమాచారం అందుకున్న రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. మహిళ దగ్గర ఉన్న డబ్బులు, నగల కోసమే ఆదివారం అర్ధరాత్రి సమయంలో కన్న కొడుకే హత్య చేసినట్లుగా రూరల్ పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# పాఠ్య ప్రణాళికలు బోధనను విజయవంతం చేస్తాయి

**– జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్...**

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి
పాఠశాలల్లో ఆరు నుండి పదవ తరగతి వరకు అమలు చేస్తున్న పాఠ్య ప్రణాళికలు బోధనను సులభతరం చేసి, పటిష్టమైన పాఠ్య నిర్వహణ చేయడానికి దోహదం చేస్తాయని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ తెలిపారు. సోమవారం నాడు రాష్ట్రీయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు,హిందీ , ఉర్దూ పాఠ్య ప్రణాళికలను, వార్షిక ప్రణాళికలను, డిఇఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈవో అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసారంగా అభ్యసన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇటీవల



వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు శిక్షణలు ఇవ్వడం జరిగిందని దాని ఫలితంగా ప్రస్తుతం వాటి అమలు పాఠశాలల్లో జరగాలని దానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. పాఠ్యప్రణాళికలు బోధనను ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లడానికి సమయవినియోగం చేసుకోడానికి, అనుకున్న సామర్థ్యాలను సాధించడానికి దోహదం చేస్తాయన్నారు. అభ్యసన ఫలితాలను సాధించే లక్ష్యంతో బోధన సాగిస్తున్న ఉపాధ్యాయులకు ఈ పాఠ్యప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు, యూనిట్ ప్రణాళికలు గొప్ప సాధనాలుగా ఉపయోగపడతాయన్నారు. ఈ విషయంలో పండిత పరిషత్ వారు చొరవచూపి మాదిరి పాఠ్యప్రణాళికలను, వార్షిక ప్రణాళికలను, యూనిట్ ప్రణాళికలను సిద్ధం చేయడం హర్షణీయమని, వారికి తన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ అధ్యక్షులు జమీలుల్లా ప్రధాన కార్యదర్శి రమణ చారి తెలుగు, హిందీ, ఉర్దూ విషయ నిపుణులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, పి.సంధ్యారాణి, ఆర్.ప్రవీణ్ కుమార్,బి. ప్రవీణ్ కుమార్,షేక్ వహీద్ అహ్మద్,ఎం.ఏ. అజీమ్, ఆర్ .గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్...



**కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్ 23..**
బోధన్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్) సందర్భంగా పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు రామచందర్, వివిధ మండలాల అధ్యక్షులు గోపి, సుదర్శన్, సరీన్, ఇంద్రకరణ్, గంగాధర్, యోగేష్, నాయకులు సంగ్రామ్ పటేల్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్ ముందు బీఏఎస్ విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి
బెస్ట్ అవేలేబుల్ విద్యార్థుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కలెక్టరేట్ ముందు విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గం విద్యార్థుల కోసం బెస్ట్ అవేలేబుల్ స్కీం తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ ఆలోచన బాగున్నప్పటికీ గత మూడు సంవత్సరాలుగా ఈ స్కీంను ఉపయోగించుకుని చదివే విద్యార్థులకు రావలసిన డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మంది విద్యార్థులు ఈ స్కీం ఉపయోగించుకుని చదువుకుంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు రూ.300కోట్లు విద్యార్థులకు చెల్లించనందు వల్ల విద్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. దీంతో విద్యార్థుల జీవితాలు అయోమయ స్థితిలో ఉన్నాయన్నారు. పాఠశాలలు వేసవి సెలవుల




తర్వాత జూన్ 12న ప్రారంభమయ్యాయని, ఇంత వరకు పాఠశాలల నుంచి ఇప్పటి వరకు విద్యార్థులను పంపించాలని సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఇప్పటి వరకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని పాఠశాల యాజమాన్యాలను అడిగితే మీ పిల్లలను తీసుకురావద్దని, గత మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బులు చెల్లించలేదని కోట్లాది రూపాయలు బకాయిలు ఉన్నాయని తెలిపారన్నారు. ఇంత భారాన్ని తాము మోయలేమని, ఒకవేళ మీరు డబ్బులు చెల్లిస్తే మీ పిల్లలను చేర్చుంటామని స్కూల్ యాజమన్యాలు చెబుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై చాలాసార్లు ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ అధికారులను కలిసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ అధికారలు పట్టించుకోక పోవడం వల్ల పిల్లల భవిష్యత్తు ఏమైపోందోనని ఆందోళనగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్తం పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పిల్లల భవిష్యత్తును ఆలోచించి వెంటనే పెండింగ్ బిల్లులు రెండు రోజుల్లో మంజూరు చేయాలని కోరారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ముఖర్జీ బలిదానంతోనే కాశ్మీర్ భారత్ లో అంతర్బాగమైంది

**– ఎంపి ధర్మపురి అర్వింద్....**



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి
శ్యాంప్రసాద్ ముఖర్జీ అత్మ బలిదానంతోనే కాశ్మీర్ భారత్ లో అంతర్బాగమైందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ అన్నారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం సందర్భంగా సోమవారం భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో వారి యొక్క చిత్రపటానికి నివాళులు అర్పించి కాకతీయ విద్యాసంస్థల ప్రాంగణంలో ఎంపి ధర్మపురి అర్వింద్ మొక్కను నాటారు. ఈ సంధర్బంగా ఎంపి మాట్లాడుతు అనాడు అరాచక వాదులు, కాశ్మీర్ లో అడ్డుపడితే లాల్ చౌక్ జాతీయ జండాను ఎగురవేసి అత్మబలిదానం చేశారని గుర్తు చేశారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు శ్యాంప్రసాద్ ముఖర్జీ అశయాల మేరకు కాశ్మీర్ ను భారత్ దే అని అంతర్జాతీయ సమాజం గుర్తించేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా , జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, వడ్డీ మోహన్ రెడ్డి, స్రవంతి రెడ్డి, కాకతీయ విద్యాసంస్థల అధినేత రజనీకాంత్ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీయూసీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం

**– రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులుగా కే.సూర్యం,ఎస్ఎల్ పద్మ ఏకగ్రీవ ఎన్నిక...**


**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ టౌన్,జూన్ 23 :**
టీయూసీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదమయ్యాయి. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి ఎన్.ఆర్ భవన్ లో విలేకరులు సమావేశం నిర్వహించారు. నూతన కమిటీని టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే.సూర్యం, ఎస్.ఎల్ పద్మ లు మాట్లాడుతూ టీయూసీఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాదులో జూన్ 21,22 తేదీలలో విజయవంతమయ్యాయన్నారు. మహాసభల జయప్రదం కోసం కృషి చేసిన నాయకులకు,కార్యకర్తలకు, ముఖ్యంగా వివిధ రంగాల కార్మికులకు రాష్ట్ర కమిటీగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ మహాసభలో




నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. టీయూసీఐ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా కే.సూర్యం, రాష్ట్రం కార్యదర్శిగా ఎస్.ఎల్ పద్మ ఉపాధ్యక్షులుగా ఎం.నరేందర్,ఎం.హన్మేష్,జీ.రామయ్య,కే.రాజన్న,సీ.వెంకటేష్,సహాయ కార్యదర్శిగా ఎం.వెంకన్న,ముత్తన్న, వి.ప్రవీణ్, అరుణ్ కుమార్,యాకుబ్ షావలి, కోశాధికారిగా కిరణ్ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా 26 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఎదురవుతున్న, ఎదుర్కొంటున్న సమస్యల పైన తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సందర్భంగా మహాసభ భవిష్యత్ కార్యక్రమాన్ని చర్చించి ప్రకటించింది. జూలై 9 న కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంస్థ నుండి అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చింది. జూలై 31 వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పైన, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కనీస పెన్షన్ 9 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని,ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాన్ని అమలు చేయాలని, తదితర డిమాండ్లపై జిల్లా కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ ప్రెస్ మీట్ లో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, సహాయ కార్యదర్శులు, ఎం.ముత్తెన్న, ఎం.వెంకన్న జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్,రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేశ్వర్, మల్లేష్, జిల్లా నాయకులు కిరణ్, రవి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూన్ 24 2025

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేదలకు లబ్ధి....ప్రణవ్..



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూన్ 23**



సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆపదలో ఉన్న పేదలకు లబ్ధి చేకూరుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హుజరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించిన 198 మంది లబ్ధిదారులకు 75,67,000/- లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

**హుజూరాబాద్ మండలం-31,హుజురాబాద్ పట్టణం-18,జమ్మికుంట మండలం-22,జమ్మికుంట పట్టణం-13,వీణవంక-39,ఇల్లందకుంట-21,కమలాపూర్-54.**

# ఎన్టీపీసీ రామగుండంలో నగర్ రాజభాషా అర్ధ వార్షిక సమావేశం



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

నగర్ రాజభాషా కార్యాన్వాయన్ సమితి అర్ధ వార్షిక సమావేశం సోమవారం ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణలో జరిగింది. ఈ సమావేశం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత నాయకత్వంలో జరిగింది. భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (అమలు) అనిర్బన్ కుమార్ విశ్వాస్ హృదయపూర్వక స్వాగతంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వివిధ కార్యాలయాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొని వారి వారి సంస్థలలో హిందీ అమలుపై నివేదికలను సమర్పించారు. ఈ నివేదికలను సమంత మరియు విశ్వాస్ సమీక్షించారు. విశ్వాస్ తన ప్రసంగంలో హిందీ వాడకాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ప్రస్తుత రాజభాషా విధానాలు మరియు రాబోయే మార్పులపై వెలుగునిచ్చాడు. పాల్గొనే వారందరూ అధికారిక పనిలో హిందీని మరింత చురుగ్గా ఉపయోగించాలని మరియు వారి సహోద్యోగులు కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించాలని ఆయన కోరారు. సమంత తన ఆలోచనలను పంచుకుంటూ, హిందీ అన్ని భాషల మధ్య అనుసంధానంగా పనిచేస్తుందని అన్నారు. పోటీలు, వర్క్‌షాప్‌లు, సమావేశాలు, కవి సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలు వంటి వివిధ కార్యకలాపాలను క్రమబద్ధంగా నిర్వహించడానికి వీలుగా ఒక స్థిర బడ్జెట్, హిందీకి అంకితమైన వార్షిక క్యాలెండర్ ఉండాలని కూడా ఆయన సూచించారు. సమావేశం ముగింపులో హిందీ ప్రచారంలో అత్యుత్తమ కృషి చేసినందుకు మూడు కార్యాలయాలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులు రమేష్ కు కుటుంబానికి రూ.40 వేలు విరాళం



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అనేక పాఠశాలలో హిందీ విషయ భోధకులుగా అనేక సంవత్సరాలు పని చేసిన రమేష్, ప్రస్తుతం ఉషోదయ, సిదార్థ హైస్కూల్స్ లో పని చేస్తు గుండె పోటుతో మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను ట్రస్మా రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు సమ్మా రావు ఆధ్వర్యంలో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.40 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ అరుకాల రామశ్చంద్రారెడ్డి మాట్లాడుతూ రమేష్ లేని లోటు ఎవరు తీర్చలేనిది అని, హిందీ ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యారంగానికి చేసిన అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, యం.విజయానందు, పరుపాటి అంజారెడ్డి, చందుపట్ల తిరుపతి రెడ్డి, యస్.వెంకటేశ్వర రావు, ఊర సమ్మి రెడ్డి, భోగా నాగరాజు పాల్గొన్నారు.

# మండలం మహిళా సమాఖ్య కార్యక్రమం.

**కరపత్రం ప్రతినిధి నర్సాపూర్ మెదక్**





మెదక్ జిల్లా నర్సాపూర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించినటువంటి నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పదాధికారుల శిక్షణా కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు స్టేట్ ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ నుండి వచ్చిన సంస్థాగత నిర్మాణం విభాగానికి చెందిన ప్రాజెక్టు మేనేజర్ భీమయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో సంఘాలలో చేరకుండా మిగిలిపోయిన అర్హత గల సభ్యులందరినీ సంఘాల్లో చేర్చాలని చెప్పడం జరిగింది. పదాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వారికున్న అధికారాలు, విధులు, బాధ్యతలను తెలుసుకుని గ్రామ సంఘాలను బలోపేతం చేసే దిశగా కృషిచేసి రాష్ట్రంలో మెరుగైన గ్రామ సంఘాలుగా మీ గ్రామ సంఘాలు తీర్చిదిద్దాలని సూచించారు.అంతేకాకుండా అన్ని చిన్న సంఘాలు గ్రామ సంఘాలు మండల సమాఖ్యలు పంచ సూత్రాలు పాటిస్తూ బలోపేతమైన సంస్థలుగా నిలుస్తూ మహిళల యొక్క ఆర్థిక సామాజిక ప్రగతికి తోడ్పడే విధంగా పదాధికారులు గ్రామ సంఘాలు ముందుకు నడిపించాలని కోరడం జరిగింది.

ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఓరుగల్లు మహా సమాఖ్య నుండి వచ్చినటువంటి సీనియర్ సి ఆర్ పి లు అయినటువంటి శారద మరియు శోభారాణి గార్లు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ భీమయ్య గారితో పాటు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కెన్నెడీ , స్టేట్ ఆఫీస్ నుండి కరుణాకర్, ఏపీఎం గౌరీశంకర్ సీసీలు దేవి సింగ్ ఆంజనేయులు ప్రవీణ అకౌంటెంట్ మల్లేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు సుమలత కార్యదర్శి మౌనిక మరియు కోశాధికారి జ్యోతి మరియు గ్రామ సంఘాల పదాధికారులు పాల్గొన్నారు

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాని దివాస్ సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 23**



భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ధర్మారం, కొత్తపల్లి శక్తి కేంద్రం పరిధిలోని 196, 197, 198, 202 బూతులలో సోమవారం రోజున డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులర్పించి మొక్కలు నాటడం జరిగింది. భారతీయ జనతా పార్టీ నాయకులు దొంతుల రాజ్ కుమార్ మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశభక్తి, దూర దృష్టిగల నాయకుడు, విద్యవేత్త జాతీయ వాది. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన్ దో నిసాన్ నహి చలేగా నహి చలేగా అంటూ జమ్ము కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు చేయడం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వారు తన జీవితాన్ని సిద్ధాంతానికి కట్టుబడి అంకితం ఇచ్చారు. బాష,కులం మతం ఏదైనా సరే భారతీయులందరూ ఉమ్మడి సంస్కృతికి వారసులన్నారు.వారి ఆలోచనలో ముందుకు తీసుకెళ్లే మోడీ ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు నూతన విద్యా విధానం అమలు చేసిందన్నారు. దేశంలో సామాజిక న్యాయం అవసరమని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకునే వారని వారి ఆలోచనకు అనుగుణంగా సబ్ కా సాత్, సబ్ కా వికాస్,సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్ అనే మంత్రాన్ని అనుసరిస్తుందన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు అందరూ నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దొంతుల రాజకుమార్, మేక సుధాకర్ రెడ్డి, పోలు వెంకటేష్, శ్రీవర్ధి ప్రవీణ్, శ్రీవర్ధి అఖిల్, మంతిని అశోక్, నెల్లి రాజు, మల్లాడి సమ్మిరెడ్డి, గొడుగు సుధాకర్, మారపల్లి సంపత్,పారానంది రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం బ్రాంచి జీవిత బీమా ఏజెంట్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూన్ 23:**




రామగుండం బ్రాంచ్ భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య 1964 వార్షిక సర్వసభ్య సమావేశం ఆదివారం ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు గుడికందుల రవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎన్నికలు నిర్వహించారు. రామగుండం ఏజెంట్ల సంఘం అధ్యక్షుడిగా జనగామ సదయ్య, ప్రధాన కార్యదర్శిగా కటకం సతీష్, కోశాధికారిగా అంబాల బాబు ఎన్నికయ్యారు. ఈ సమావేశం లో ఆలిండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ చైర్మన్ బోయినపల్లి ప్రభాకర్ రావు, కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు గట్టు రాజయ్య, ప్రధాన కార్యదర్శి పెంచాల రంగారావు, ఆర్థిక కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎన్నికల కమిటీ ప్రతినిధులుగా వి.తిరుపతిరెడ్డి, ఎస్.రమేష్, కె.సత్యనారాయణ, ఈ.కనకయ్య, వేముల శంకర్, అచ్చే వేణు, భాస్కర కుమారస్వామి, ఆకుల సురేష్, కాశెట్టి శివ, చింతల శ్రీనివాస్, పోలే రాజు, చింతం శ్రీనివాస్, టి.ఆర్. రఘు, కందుల శ్రీనివాస్, ఐ.శ్రీనివాస్, ఎం.సత్యం, ఆర్.రవి, కె.శ్రీధర్, గొర్రె అనిల్ వ్యవహరించారు. ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన 500 మందికి పైగా ఏజెంట్లు హాజరయ్యారు.

# బెస్ట్ అవలేబుల్ స్కూల్ ద్వారా ఎంపికైన దళిత విద్యార్థి విద్యార్థులకు న్యాయం చేయండి...

**- జిల్లా కలెక్టర్ కు బిఏఎస్ బాధితుల పక్షాన ఎస్సిఆర్ పిఎస్ వినతిపత్రం:**

**- ఎస్సిఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు భూషిపాక సంతోష్ మహారాజ్:**







కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

బెస్ట్ అవలేబుల్ స్కూల్ బాధితుల పక్షాన ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష కి బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా ఎంపికైన పేద బడుగు బలహీన వర్గాల దళిత విద్యార్థి విద్యార్థులకు న్యాయం చేయాలని వినపత్రం ఇవ్వడం జరిగింది, బాధితులు వారి పక్షాన ఎస్సీ రిజర్వేషన్ పర్యవేక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూష్పాక సంతోష్ మాట్లాడుతూ ... షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులకు బెస్ట్ అవేలబుల్ స్కూల్ నందు ప్రవేశములు ప్రవేశపెట్టి ఆయా నియోజకవర్గాల పరిధిలో ఉన్న ప్రైవేట్ స్కూళ్లకు అనుబంధం చేసి దళిత నిరుపేద విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరిగింది.2022-2023 విద్యా సంవత్సరములలో అంతకుముందు, ఇప్పుడు ఉన్నటువంటి విద్యార్థులకు ఈ పథకం వర్తించదు అంటూ రామగుండం నియోజకవర్గంలో ఉన్న విశ్వభారతి స్కూల్, వివిధ నియోజకవర్గాలు ఉన్న స్కూల్స్ , అన్ని ప్రభుత్వం నుంచి మాకు డబ్బులు రావడం లేదు కనుక బుక్స్, బెల్ట్, టై, బస్సు ఫీజు, మేము ఇవ్వము, మీరే కట్టుకోవాలి, యజమాన్యము పిల్లల తల్లిదండ్రుల పైన ఒత్తిడి తీసుకురావడంతోపాటు మీరు అధికారులకు ఎవరికైనా చెప్పుకోండి అంటూ, పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు,ఈ సందర్భంగా తమా దృష్టికి వచ్చింది .ఇన్ని సంవత్సరాల నుండి షెడ్యూల్ అభివృద్ధి కులాల శాఖ ద్వారా, బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా ఎంపికై స్కూళ్లలో నిరుపేదలైన విద్యార్థి విద్యార్థులకు ఇప్పుడు మేము బుక్స్, టై, బెస్ట్, షూ, బస్ ఫీజు, మీరే కట్టుకోవాలి, అని అంటున్నారు .కావున ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు అధికారులకు తెలియజేస్తున్నాము, స్కూల్ స్టార్ట్ అయ్యేతరణం లో పిల్లల్లో ఈ విధంగా ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదనీ,వారిని ఇప్పుడు ఫీజు కట్టమని అంటే ఎలా అని ?వారు కూలీ నాలి పని చేసుకొని బ్రతికే వాళ్ళు, షెడ్యూల్ కులాల ద్వారా ప్రభుత్వముకు సీటు కేటాయించింది అని భరోసాతో ఉన్న దళిత కుటుంబాల్లో బాధ కలిగిందనీ,ఈ పేద దళిత బడుగు బలహీన విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను, ప్రజా ప్రతినిధులను ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామని ,న్యాయం చేయని పక్షాన రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తమని హెచ్చరిస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో , ఇరికిల్ల శంకర్, భుష్పక గంగారం, జూల రవి, మహేందర్, శంకర్, రాజు మల్లేష్, జ్యోతి, శిరీష, అంజలి, మమత, పేరెంట్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.